


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్






బుధవారం 5 ఫిబ్రవరి 2025 పేజీలు 9


## క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే

# ప్రాణాంతకం కాదు

- అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన
- నేరేడ్‌మెట్‌లో విద్యార్థుల భారీ ర్యాలీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవశ్యమని అరుంధతి హాస్పటల్ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళ వారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అరుంధతి ఆసుపత్రి వైద్య కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..రోజు రోజుకు వివిధ కారణాల వల్ల ప్రజలు పెద్ద సంఖ్యలో క్యాన్సర్ వ్యాధి భారిన పడుతున్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని ముందే గుర్తించి నట్లయితే, చికిత్స సులభమై రోగి తన ప్రాణాలను కాపాడుకొనే అవకాశం పుష్కలంగా ఉంటుందన్నారు. అదే విధంగా క్యాన్సర్ వ్యాధి పట్ల భయపడాల్సింది ఏమీ లేదని, నేడు మెరుగైన వైద్య చికిత్స లభ్యమవుతుందన్నారు. ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన

మిగతా 2లో

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో

# పార్కు అభివృద్ధి

- వాకర్ల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు
- ప్రజాపాలనలో ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి పనులు
- లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రియదర్శిని పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రియదర్శిని పార్క్ లో హెచ్ఎండిఏ ఏ. ఈ రంజిత్ కుమార్ మరియు అధికారులతో కలిసి జరుగుతున్న మరమ్మతులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పార్కుకు చిన్నపిల్లలు, విద్యార్థులు, యువకులు మహిళలు అధిక సంఖ్యలో వస్తుంటారని ఆయన తెలిపారు .గతంలో పార్కును పరిశీలించి పార్కులో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి మరమ్మత్తుల పనులు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. చెడిపోయిన పిల్లల ఆటో పరికరాలను మార్చడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. మరియు పచ్చదనం సంబంధించిన

మిగతా 2లో

# ఉద్యమకారుల జయంతిని పండుగలా జరుపుకోవాలి

- మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- తెలంగాణ విముక్తి కోసం పోరాడిన ధీరులు మారోజు వీరన్న, జయశంకర్ సారు, శ్రీకాంతా చారి
- జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి
- విశ్వకర్మ మనుమయులను విస్మరిస్తే సీఎం రేవంత్‌ను గద్దె దింపుతాం
- తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ, మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి
- నగరంలోని కేకే గార్డెన్ లో 40 వ సంవత్సర వార్షికోత్సవ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సంఘం ప్రతినిధులు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :వీర బ్రహ్మేంద్ర స్వామి నుండి మారోజు వీరన్న వరకు నిరుపేదల పక్షాన నిలబడి ప్రజల కు న్యాయం జరగాలని ఆకాంక్షించారని సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడిన దీరులు మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంత్ చారి ల జయంతి లను పండుగల జరుపుకోవాలని మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం గౌరవ అధ్యక్షుడు కుందారం గణేశ చారి లు అన్నారు. ఎల్బీనగర్ హస్తినాపురం డివిజన్ లోని కేకే గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో 40 వ సంవత్సర వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆచారి, కుందారం గణేశ చారి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ భగవానుడి వారసత్వం పునికి పుచ్చుకున్న మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంతాచారి లు సబ్బండ వర్గాల కోసం కృషి చేశారని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం వారు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి జయంతిలను కూడా పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. రాజ్యాధికారంలో భాగంగా విశ్వకర్మ మనుమయులు ముందుకు సాగాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించాలని ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. విశ్వకర్మ మనుమయ లు తమ హక్కులు తెలుసుకొని హక్కుల పరిష్కారం

మిగతా 2లో



# నటి రష్మీ గౌతమ్‌చే కొత్త శాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ గ్రాండ్ ఆవిష్కరణ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; నటి ర్ష్మీ గౌతమ్ శాంసంగ్ నుండి మోస్ట్ యాంటిసిపేట్ స్మార్ట్ఫోన్ను ఆవిష్కరి ంచారు. ఆమె బజాజ్ ఎలక్ట్రానిక్స్ నుండి ముందుగా ఆర్డర్ చేసిన వినియోగ దారులకు అత్యంత ఎదురుచూసిన సాంసంగ్ గాలక్సీ ఎస్ 25 సిరీస్ని కూడా అందజేసింది. నటి ర్ష్మీ గౌతమ్తో పాటు శ్రీ ఆదిత్య బబ్బర్, వైస్ ప్రెసిడెంట్ సాంసంగ్ మొబైల్స్, శ్రీ సందీప్ సింగ్ జాలీ - సి ఓ ఓ - బజాజ్




ఎలక్ట్రానిక్స్, బాలాజీ, సేల్స్ హెడ్ - సౌత్ - సాంసంగ్ మొబైల్స్, అఖిలేష్ విద్యాభాను, మార్కెటింగ్ హెడ్ - సాంసంగ్ - సౌత్ మొబైల్స్, మిస్టర్ రఘువీర్, కీ అకౌంట్ మేనేజర్ - సాంసంగ్ మొబైల్ కొత్త సాంసంగ్ గాలక్సీ ఎస్ 25 సిరీస్ను మంగళవారం బజాజ్ ఎలక్ట్రానిక్స్ కూకట్పల్లి లో ఆవిష్కరించారు.

# మహ్మద్ అలీ జాఫర్,అధ్యక్షులు,జలమండలి భాగ్యనగర్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## జలమండలి కాంట్రాక్టర్స్‌కు చెందిన పెండింగ్ బిల్లులకు మోక్షం కలిగించడంపట్ల బోర్డుకు కృతజ్ఞతలు-మహ్మద్ అలీ జాఫర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత ఏడాది ఏప్రిల్ నెలనుంచి జల మండలికి సంబం ధించిన పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లిం పుకు పూర్తి ఆమోదం తెలిపినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, జలమండలి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిలకు తమ అసోసియేషన్ తరపున జల మండలి భాగ్యనగర్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు మహ్మద్ అలీ జాఫర్,ప్రధాన కార్యదర్శి ఏ.ప్రేమ్‌కు మార్,కోశాధికారి వై. మురళిలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం వారు "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ తమ అసోసియే షన్‌లో కాంట్రాక్టర్లుగా వ్యవహారిస్తున్నవారు పేద,మధ్యతరగతికి



చెందినవారే అధికంగా ఉన్నారని,జలమండలి అధికారులు. కాంట్రాక్టర్ల పేరిట కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో అప్పు,సప్పులుచేసి అధికారులు అప్పగించిన పనులను పూర్తి చేస్తుండేవారని వారు గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రిల్ నెలనుంచి పెండింగ్ బిల్లులు రాకపోవడంతో చాలా మంది కాంట్రాక్టర్లు నిరాశతో కాలం గడిపేవారని, ఏట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు, జలమండలి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఆశోక్‌రెడ్డిలు వెంటనే స్పందించి, తమ కాంట్రాక్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

# క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే ప్రాణాంతకం కాదు

**మొదటి పేజీ తరువాయి :**అవసరమని గుర్తించి, తన తల్లి పేరిట ఏర్పాటు చేసిన అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తమ ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య సేవలను అందచేస్తున్నారని, ఒక్కసారి తమ ఆసుపత్రిని సందర్శించి ఇక్కడ అందుతున్న వైద్య సదుపాయాలను తెలుసుకోవచ్చునని ఎమ్మెల్యే కోరారు. అంతకు ముందు అరుంధతి మెడికల్ సైన్స్ హాస్పటల్ విద్యార్థులు నాటిక ప్రదర్శన ద్వారా క్యాన్సర్ వ్యాధికి గల కారకాలు, వాటి ప్రభావం, క్యాన్సర్ ని తగ్గించే వివిధ మార్గాల గురించి అవగాహన కల్పించారు. అంతకు ముందు అరుంధతి మెడికల్ కాలేజీ విద్యార్థులు, మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు డిగ్రీ కళాశాల నుండి నేరేడ్ మెట్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి అడవి రాజు, అరుంధతి మెడికల్ కాలేజీ డైరెక్టర్ మర్రి దీరెన్ రెడ్డి, డీన్ డాక్టర్ ఉదయ్ కుమార్, వైద్యులు డాక్టర్ శశి కిరణ్ (ఆంకాలజిస్ట్), డాక్టర్ అభిలాష(గైనకాలజిస్ట్), ఎంఎల్ఆర్ఐటిఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్, రంజన్ గౌడ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్, రెబ్బవాసు, నాగు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పార్కు అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి :**సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. టాయిలెట్లను తొలగించి కొత్త టాయిలెట్లను నిర్మించడంతోపాటు, పెయింటింగ్, మాన్యువల్ కవర్స్ ఇంకా వీధి దీపాలను మరమ్మతులు చేయించి లేనిచో మార్పిడి చేసి కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైలింగ్లను భద్రత కోసం సీసీ కెమెరాలు మార్పిడి చేయాలని ఆయన సంబంధిత అది కారులను ఆదేశించారు. పార్కు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులను పంపిం చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .నిత్యం పార్కులో ప్రతిరోజు వంద లాదిమంది వాకింగ్ చేసుకుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ప్రియదర్శిని పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కట్టే పన్నుతో ప్రజలకు అవసరం ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమేష్ సింగ్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుల జయంతిని పండుగలా జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :** కోసం ముందుకు సాగాలని వాటి సాధనకు ప్రశ్నించి పోరాడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు ఎమ్మెల్యేలను తమ సమస్యలపై పలుమార్లు కలిసి సమస్యలు విన్నవించిన స్పందన లేదని అన్నారు. విశ్వకర్మ మనుమయులను విస్మరిస్తే సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు కుందారం గణేశ చారి, ఎర్రవెల్లి బాలా చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములుచారి, రాష్ట్ర కోశాధికారి గ్రంధాల శ్రీనివాసచారి, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు నాగారం



అరవింద్ చారి, సోమాచారి, లక్ష్మణ చారి, యాదగిరి చారి, నరేందర్ చారి, వెంకటాచారి, మనోహర్ చారి, రాజు చారి, బీమ్ రామ్, శ్రీనివాస్ చారి, ఎం రవి కుమార్ చారి, ఎం బ్రహ్మచారి, అశోక్ చారి, రమేష్ చారి, వినోద్ కుమార్ చారి, వెంకటాచారి, దయాకర్ చారి తదితరులతో

భాస్కరాచారి, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మేడోజు శంకరాచారి, సుంకొజు రమేష్ చారి, నరసింహ చారి, బ్రహ్మచారి, మారోజు వెంకటేశం, పులిమామిడి శ్రీహరి చారి, శ్యామల, వాణి, రేణుక, పరిపూర్ణ చారి, ఆందోజు సత్యం చారి, సాల్వా చారి, బ్రహ్మచారి, రాజయ్య, కృష్ణమూర్తి చారి, ఉపేందర్ చారి, పాటు భారీ సంఖ్యలో విశ్వకర్మ మనుమయ లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో విచ్చేసి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సుంకోజు కృష్ణమాచారి అన్నారు. రానున్న రోజుల్లో ఇదే ప్రభంజనం కొనసాగిస్తామని తెలిపారు.

## గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి


# నిధులు మంజూరు చేయలి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ వినతి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృాఎద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె, జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...గత కొంత కాలంగా పలు పనులు పెండింగ్ లో ఉన్నాయని, దీంతో ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.తన వినతికి జోనల్ కమీషనర్ రవికిరణ్ సానుకూలంగా స్పందించా రని, త్వరలో నిధులు మంజూరు చేస్తారని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాముయా దవ్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేష న్ ప్రతినిధి అచ్యుతరావు, కావలి శ్రీనివాస్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన కేసీఆర్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లిలో జరిగిన తమ సోదరి చీటి సకలమ్మ ద్వాదశ దిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన సోదరి సకలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు హాజరై దివంగత సకలమ్మకి నివాళులర్పించారు.

# శ్రద్ధ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభం




ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : శ్రద్ధా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభమైంది. ఈ వేడుక రవీంద్రభారతిలో వైభవంగా జరిగింది. పద్మశ్రీ డాక్టర్ వేలు ఆనందా చారి ;సిరి స్వామీ శివ కుమారి ; రవీందర్ రాజు ;చింటపట్ల సుదర్శనా చార్యులు ;గాయని సమాజానా భరద్వాజ్ - లను సత్కరించారు. ఈ సందర్భంగా కల్చరల్ ప్రోగ్రామ్స్ అలారించాయి.



కాప్రా,మేజర్ న్యూస్..కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టీన ఎల్ బాస్కర్ రెడ్డిని మంగళవారం కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ మార్యద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు వాసుదేవ ముదిరాజ్,కొడకండ్ల యాదయ్య,చిందం బాలనర్సింహ వంశరాజ్,పండాల గణేష్ గౌడ్,పిట్ల రాజు ముదిరాజ్,దూసరి బాలనర్సింహ వంశరాజ్,క్యాత దినేష్,లావణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో త్యాగరాజ ఆరాధన వేడుకలు







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రముఖ పురాణ స్వరకర్త త్యాగరాజ ఆరాధనోత్సవాలను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని కళలు, ప్రదర్శనా కళల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం ద్వారా త్యాగరాజ వైభవం %-%త్యాగరాజ కృతులు, అనుభూతి, శైలి, ఔన్నత్యాలను మరోసారి మననం చేసుకుని ,ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలో గాయకులు డాక్టర్ నిర్మల్ హరీష్, మృదురవళి దర్భల త్యాగరాజ కీర్తనలతో సహా ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డాక్టర్ వై.లలిత సింధూరి, పీబీ వైష్ణవిలు కూచిపూడి, అంజు అరవింద్ భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో త్యాగరాజుకు నివాళులర్పించారు. కాగా, చంద్రకాంత్ మృదంగంపై, మహావాది వాసు విశ్వనాథ్ శాస్త్రి వయోలిన్ తో వారికి సహకారం అందించారు. తొలుత, ఈ కార్యక్రమం గాంధీ కూడలి నుంచి ఉత్సాహభరితమైన పల్లకీ సేవ (ఊరేగింపు)తో ప్రారంభమై, నామ సంకీర్తన యొక్క స్ఫూర్తిని చాటిచెప్పింది. భక్తులు సంగీతం ద్వారా తమ భక్తిని వ్యక్తపరిచే సంప్రదాయం, వారి కళకు గుర్తింపుగా వివిధ రూపాలలో సహకారం, మద్దతు పొందుతారు. ఈ ఆచారం త్యాగరాజ వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఆయన దివ్య నామ సంకీర్తనలు,ఉత్సవ సంప్రదాయాలతో గౌరవించబడ్డాయి..త్యాగరాజ వైభవం సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసి, భారతదేశపు గొప్ప సంగీత సాధువులలో ఒకరికి గీతం ఆత్మీయ నివాళి అర్పించింది.

సైబర్ బెదిరింపులకు నో చెప్పండి' వీధి నాటక ప్రదర్శన

సైబర్ బెదింపులను ఎదుర్కోవడానికి, సైబర్ నేరాల గురించి సమాజానికి అవగాహన కల్పించడానికి ఒక సృజనాత్మక ప్రయత్నం, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం చేసింది. 'సే నో టు సైబర్ బుల్లియింగ్' పేరిట వీధి నాటకాన్ని జే-బ్లాక్ ముందు, ప్రధాన ద్వారం ఎదుటి రోడ్డు మీద ప్రదర్శించారు. ఆన్ లైన్ భద్రత గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న పలువురు విద్యార్థులను ఇది ఆకర్షించింది. సైబర్ నేరాన్ని గుర్తించడానికి, నిరోధించడానికి ఆచరణాత్మక దశలను ఈ నాటకం ప్రదర్శించి, అప్రమత్తత, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఏదైనా సైబర్ బెదిరింపు సంఘటలు జరిగితే, వాటిని ప్రత్యేక హాట్ లైన్ 1930కు ఫిర్యాదు చేయడం, లేదా %ఎవఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% ని సందర్శించడం ద్వారా రక్షణ లేదా ఉపశమనం పొందవచ్చని ఆ నాటకం ద్వారా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన విద్యార్థి ప్రతినిధి అఫ్రీన్ మాట్లాడుతూ,'డిజిటల్ యుగంలో తమను తాము రక్షించుకోవడానికి విద్యార్థులకు జ్ఞానం,సాధనాలతో సాధికారత కల్పించడమే మా లక్ష్యం. సురక్షితమైన ఆన్ లైన్ సంఘాన్ని సృష్టించడానికి ఈ వీధి నాటకం మా చొరవలలో ఒకటి' అని పేర్కొన్నారు..ఈ చొరవ విద్యార్థులు తమ చదువులో రాణించడమే కాకుండా, సమాచారం ఉన్న, చురుకైన పౌరులుగా మారేలా చేయడంతో పాటు, విద్యా నైపుణ్యాన్ని వాస్తవ ప్రపంచ సమస్యలతో అనుసంధానించడంలో గీతం నిబద్ధతను చాటి చెబుతోంది.

# బీసీ బిల్లుపెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా..ఎప్పుడు పెడతారో స్పష్టం చేయాలి

**బిజెపి ఓబీసీ, మేధావుల ఫోరమ్ రాష్ట్ర. అధ్యక్షులు. ప్రొ. యుద్ధవీర్**




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఇచ్చిన మాట మర్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ బిల్లు పెట్టె దై ర్యం ఉందా..అసెంబ్లీ లో ఎప్పుడు పెడతాలో స్పష్టం చేయాలని, ప్రొ.యుద్ధవీర్ కట్టా డిమాండ్ చేశారు. మంగళవారం నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద యుద్ధవీర్ మాట్లాడుతూ, 95శతంగా ఉన్న బీసీ లను రాజకీయంగా వాడుకుంటూ, ఓటు బ్యాక్ కే పరిమితం చేసిన గత ప్రభుత్వాల మాదిరిగానే, రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ల జనాభా దామాషా ప్రకారం స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ లు అమలు చేస్తూ, సీట్లు కేటాయించాలని ప్రొఫెసర్ డిమాండ్ చేశారు.మా అసెబ్లీ స్థానాల్లో 5శాతం లేని వ్యక్తులను ఎలా పోటీలో కాంగ్రెస్ పార్టీ నిలబెడుతోందని, గత ప్రభుత్వం, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ లను అనగదో క్కుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెనుకబడ్డ బీసీ కులాలకు ఆర్ధికంగా ఆదుకోవడానికి కేంద్రం ఇస్తున్న నిధులను దారిమళ్లీస్తున్న తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసిందన్నారు. గత 12సంవత్సరాలుగా ఎస్సి, ఎస్టీ, బీసీ ల ఉపాధికోసం వారికి ఒక్క రూపాయి రుణాలు అందకుండా ప్రకటన తో కాలాన్ని వెళ్ళదీస్తూ అత్యధిక శాతం ప్రజలను రేవంత్ సర్కార్ మోసం చేస్తోందని విమర్చించారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం, అసెంబ్లీ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని యుద్ధవీర్ డిమాండ్ చేసారు.

# వర్గీకరణకు సై అందాం - సామాజిక న్యాయానికి జై కొడదాం


## బిసి సంఘాల సమావేశంలో పాల్గొన్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్‌లోని హోటల్ టూరిజం ప్లాజాలో వర్గీకరణ కు సై అందం - సామాజిక న్యాయానికి జై కొడదాం అంశంపై జరిగిన బిసి కుల సంఘాలు, బిసి సంఘాలు, విధ్యార్ధి, యువజన, మేధావుల సమావేశంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని రాష్ట్రంలో జరిగిన బిసి ల కులగణన సరిగ్గా జరగలేదని, బిసిల జనాభాను సర్వేలో తక్కు చేసే విధంగా జరిగిందంటు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయం బిసిలు ప్రభుత్వ విధానాలను ఎండగడుతు బిసిలకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు 50 శాతం పైన రిజర్వేషన్లు కల్పించిన తరువాత నే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, ముఖ్యంగా ఆర్దిక, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడ్డ విశ్వకర్మల సమస్యలను పరిష్కరించాలని, విశ్వకర్మల ఆర్దికాభివృద్దికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా కౌలె జగన్నాదం సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కార్పోరేటర్ లచ్చిరెడ్డికి విశ్వకర్మ నాయకుల శుభాకాంక్షలు

### శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి అఖిల భారత విశ్వక్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం శుభాకాంక్షలు తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్‌లోని లచ్చిరెడ్డి నివాసం వద్ద జరిగిన వేడుకల్లో కౌలె జగన్నాదంతో పాటు విశ్వకర్మ నాయకులు కాసోజు శ్రీనివాసచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్‌లు పాల్గొని కార్పోరేటర్‌కు పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రామన్ గౌడ్ జన్మదిన వేడుకలలో యూత్ కాంగ్రెస్ గజమాల సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ,: కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నేతలు గజమాలతో సత్కరించారు. మంగళవారం హైదర్గూడా ఎంఎ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అనీష్ మాట్లాడుతూ.. సీనియర్ నాయకులు రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లో ప్రజా నేతగా గుర్తింపు పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి జరుపుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు వెళుతూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారన్నారు. తామంతా రామన్ గౌడ్ బాటలో నడుస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎతిరాజ్, అశోక్, సర్ఫరాజ్, మహేష్, శ్యామ్ ,అభిషేక్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటి చర్చిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని మాల సంఘాల నాయకుల ముందస్తు అరెస్టులు జరిగాయి. అందులో భాగంగా మంగళవారం వనస్థలిపురం పోలీసులు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ కమిటి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగం శివశంకర్, మాల సంఘాల రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు చేపూరి శంకర్, నాయకులు గంగం రాజులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మదిగలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఈ విషయంపై పాలక వర్గాలు పునరాలోచించి వర్గీకరణ కాకుండా బడుగుల సంక్షేమంపై పాలకులు దృష్టి సారించాలని కోరారు.

## వ్యక్తి అదృశ్యం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమన్నెగూడ బొంగులూరు ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు (74 ) సంవత్సరాల వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర్లు మన్నెగూడ ప్రాంతంలో ఉండే వాడు కుటుంబ సభ్యులతో కలిసి ఐదు రోజుల క్రితం మియాపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు ఈతరుణంలో వెంకటేశ్వర్లు బయటకు వెళ్లి అదృశ్యం అయ్యాడని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాని వెంకటేశ్వర్లు ఆచూకి తెలిసిన వారు 9963442485, 7842659355, 9100401249, 9505415187 ఫోన్ నెంబర్లలో సంప్రదించి వివరాలు అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# సమస్యల పరిష్కారం కోసం సంఘటితమైన తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ సంఘాలు

## సంఘం చైర్మన్‌గా గంగు ఉపేంద్ర శర్మ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ అర్చక ఉద్యోగ సంఘాలన్నీ కలిసి సంఘటితమయ్యాయి. ఒకే సంఘం ఏర్పడి సమస్యల పరిష్కారానికి అధ్యయన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ అర్చక ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంగళవారం శ్రీనగర్ కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఉద్యోగ సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలను ఏకరూప విధానంలో ప్రభుత్వానికి,దేవాలయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు అన్ని సంఘాలు కలిసి ఒకే తాటి మీదికి వచ్చి పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ గా గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ గా బేతి రంగారెడ్డి, కో కన్వీనర్లుగా మార్తి సత్యనారాయణ శర్మ, పరాశరం రవీంద్రచార్యులు, టి రత్నాకర్, రాకుండా మురళీధర్ శర్మ, కందూరి కృష్ణ మాచారి, తోటకూర వెంకటేశ్వర్లు, చక్రధరాచార్యులు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ దేవాదాయ శాఖ పరిధిలో వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలని ఏకతాటి మీదికి రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే సమస్యలను ఒక నివేదికగా రూపొందించి దేవాదాయ శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు

# నాలా డిసిల్టింగ్ పనులు పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పివిఎన్ కాలనీలో చేపట్టిన నాలా డీ సిల్టింగ్ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పరిశీలించారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో, ఓ ఇంటికి ఆనుకుని ఉన్న వద్ద కరెంటు పోల్ ను ప్రక్కకు మార్పించాలని స్థానికులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, సంబంధిత ఎలక్ట్రికల్ లైన్ మెన్ ని కాలనీకి రప్పించారు. . ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని అక్కడి నుంచి తొలగించి మరో స్థానంలో ఏర్పాటు చేయాలని కార్పొరేటర్, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ రెడ్యానాయక్, స్థానికులు పద్మారావు, ఎస్వీ రెడ్డి, రఘు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# యువత స్వశక్తితో ఎదగాలి : పిట్టల నాగరాజు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువత ఏదైనా వ్యాపారం చేసుకుని స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు అన్నారు. నేరేడ్ మెట్ లో క్రాంతి కిరణ్, అలెక్స్ అనే నిరుద్యోగ యువ కులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న 'కేకే ఇరానీ చాయ్' హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడు తూ ..ఉద్యోగం రాలేదని యువత నిరాశ చెందకుండా స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకుని ఆర్థికంగా వృద్ధిలోకి రావాలని సూచించారు. తద్వారా తాము ఎదగడమే కాకుండా, మరి కొందరికి ఉపాధి కల్పించిన వారవుతారని ఈ సందర్భంగా హోటల్ యజమానులు క్రాంతి కిరణ్, అలెక్స్ లకు శుభాభినందనలు తెలిపారు. రుచి,శుచి, నాణ్యత ముఖ్యమని, అప్పుడే హోటల్‌కు కస్టమర్స్ ఆదరణ మరింత పెరుగుతుందని అన్నారు. మీ వ్యాపారం రోజు రోజుకు మరింత వృద్ధిలోకి రావాలని నాగరాజు ఆకాంక్షించారు.



# బెస్ట్ టెర్రస్ గార్డెన్ గోల్డెన్ అవార్డు

**-మిద్దెతోట లో ప్రస్తుతం 80 రకాల పళ్ళ మొక్కలు, అన్నీ రకాల కూరగాయలు మొక్కలు పండిస్తున్న శ్రీనివాస్ కొణిదెన**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న సేంద్రియ వ్యవసాయం పై మక్కువ తో తన మిద్దెతోట లో ప్రస్తుతం 80 రకాల పళ్ళ మొక్కలు, అన్నీ రకాల కూరగాయలు మొక్కలు పండిస్తున్న ఖమ్మం వాసి శ్రీనివాస్ కొణిదెన పలు అవార్డులు తీసుకొని ఆద్రసమవుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను చెన్నై లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నానని, సిటీ అఫ్ టెర్రస్ గార్డెన్ అనే గార్డెన్ గ్రూప్ ఖమ్మం కి అడ్మిన్ గా ఉంటూ .. మనమేం తింటామో అది మన ఇంట్లో సేంద్రియం గా మనమే పండించుకోవాలి అనే సామాజిక బాధ్యత తో సీటీజి గ్రూప్ ని సుప్రీమ్ కోర్ట్ లాయర్ శ్రీనివాస్ హార్కర, ఈదల సరోజ మొదలు పెట్టడం జరిగింది, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో 72 సీటీజి గ్రూప్స్ ఉన్నాయి. గ్రూప్ లో 70 వేల సభ్యులు ఉన్నారు, ఈ గ్రూప్ మాకు మొక్కలకి అవసరం ఐన జీవన ఎరువులు, కూరగాయలు మొక్కలు తక్కువ ధరకే అందిస్తున్నారని, నాకు 2023 రైతునేస్థం పురస్కారం వచ్చిందని, ఇప్పుడే తెలంగాణ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ నుండి బెస్ట్ టెర్రస్ గార్డెన్ గోల్డెన్ అవార్డు వచ్చిందని తెలిపారు.

# ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది : బిజెపి శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్: కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోతుందని, సర్కారు ఆస్తుల రక్షణ, వినియోగం విషయంలో అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తుందని బిజెపి శ్రేణులు పేర్కొన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాల కోసం వినియోగించాలని బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వోని భారతీయ జనతా పార్టీ శ్రేణులు కోరారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులైన బిక్షపతి యాదవ్, ప్రసాదు రాజు, నరేంద్ర చౌదరి ల ఆధ్వర్యంలో బాచుపల్లి డిప్యూటీ ఎమ్మార్వోకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట కార్పొరేషన్ సంబంధించిన రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రముఖ అంకాలజీ ప్రొఫెసర్లకు ద బెస్ట్ అంకాలజిస్ట్ అవార్డు-2025 ప్రదానోత్సవ కార్యక్రమం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః క్యాన్సర్ నిర్మూలించడమేకాకుండా వ్యాధి బారినపడిన వారిలో తగిన ఆత్మస్థయిర్యంను కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. సూర్య ధనంజయ్‌అన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం కోఠి ఉమెన్స్ కాలేజీలోని దర్బార్ హాల్‌లో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేర్ ఆసుప6తి హైటెక్ సిటీ డైరెక్టర్ , అంకాలజిస్ట్ ప్రొ.డా. గీత నాగ మట్లాడుతూ భారతదేశంలో 40శాతం క్యాన్సర్ పోగాకును సేవించడంవల్లనే వస్తుందని, పొగాకులో 80రకాల క్యాన్సర్ కారకాలు ఉంటాయన్నారు. డా. బి. ఉమాకాంత్ గౌడ్ ప్రసంగిస్తూ తిన్నది అరగక పోవడం,గుండెల్లో మంట,రాత్రులు చెమట పట్టడం,గొంతు,ముక్కునుంచి రక్తం కారడం,దగ్గు వదలకుండా ఏక్కువ కాలం ఉండం, ఆహారం మింగడానికి ఇబ్బందులు పడడం,వాంతులో రక్తం కనిపించడం,మూత్ర విసర్జన చేయడానికి ఇబ్బందులన్ని క్యాన్సర్ లక్షణాలన్నారు. ఈ సమావేశంలో ప్రొ. డా. జోసఫ్ బెంజిమెన్,ప్రముఖ విద్యావేత్త డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డిలు కూడ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. రాజ్‌నారాయణ్ ముదిరాజ్,సెక్రెటరి జనరల్ డా. కె.పి. హేమంత్ కుమార్‌లుకూడ స్వాగతం ఉపన్యాసంచేస్తూ గత 40 సంవత్సరాలుగా నిర్వరామంగా వ్యాధుల నిర్మూలనకై చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులచే ప్రత్యేకంగా ప్రముఖ ఆంకాలజిస్ట్ డా. గీతా నాగశ్రీ,ప్రొ. డా. బి. ఉమాకాంత్‌గౌడ్, ప్రొ. డా. జి. జోసఫ్ బెంజిమెన్‌లకు 2025 శాలువా,జ్ఞాపిక, పూలమాల, సర్టిఫికేట్‌లను ముఖ్య అతిథిగా ప్రొ. సూర్య ధనంజయ్ చేతులమీదుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణాజీరావు,డా. దేవేంద్ర,ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రామ్ ఆఫీసర్ డి. యాదయ్య, వ్యాఖ్యత వచన ప్రియా పాటిల్ ,జి.నవీన్‌కుమార్, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ టవర్స్ ఈక్విటీ షేర్ క్యాపిటల్లో 26% మొత్తాన్ని.. తుంగభద్ర ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనుగోలు చేయడానికి ఒప్పందం

indus TOWERS

హైదరాబాద్,మేజర్ న్యూస్ : లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('లిస్టింగ్ రెగ్యులేషన్స్') యొక్క రెగ్యులేషన్ 30 ప్రకారం, ఈక్విటీ షేర్ క్యాపిటల్లో 26% పూర్తిగా కొనుగోలు చేయడానికి కంపెనీ ఒప్పందం కుదురుచుకుంది. డైల్యూటెడ్ ప్రాతిపదికన, ఆంప్లస్ తుంగభద్ర ప్రైవేట్ లిమిటెడ్లో, ప్రత్యేక ప్రయోజన వాహనం (), విద్యుత్ చట్టాల ప్రకారం క్యాప్టివ్ పవర్ వినియోగానికి సంబంధించిన రెగ్యులేటరీ అవసరాలకు అనుగుణంగా, క్యాప్టివ్ పవర్ ప్లాంట్ను సొంతం చేసుకోవడం కోసం. ఇండస్ టవర్స్ లిమిటెడ్ (ది 'కంపెనీ') (534816/ ఇండస్టవర్) 2015 (లిస్టింగ్) యొక్క 30వ నిబంధన ప్రకారం నిబంధనలు), కంపెనీ 26% కొనుగోలు కోసం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# జీతాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తాం

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హెచ్చరిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల జీతాలపై ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి మాదిరిగా జీతాలు చెల్లిస్తున్నదని, గత ఏడు నెలల క్రితం ఒకసారి సమ్మె నోటీసు ఇస్తే కొన్ని జీతాలు ఇచ్చిన ప్రభుత్వం మళ్ళీ గత ఏడు నెలలుగా కార్మికుల బిల్లులు చెల్లించకుండా జీతాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. టీవీవిపీ ఆసుపత్రుల్లో జీతాలకై రోజు ఒక గంట నిరసన ధర్నాలో భాగంగా నేడు కింగ్ కోటి జిల్లా ఆస్పత్రిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి గత ఏడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు కొద్ది నెలలు జీతాలు ఇచ్చి అనంతరం చేతులెత్తేసారని కాంట్రాక్టర్లకు, ప్రభుత్వానికి మధ్యలో కార్మికులు నలిగిపోతున్నారని నెల జీతం మీద పిల్లల చదువులు, ఇంటికిరాయిలకు ఆధారపడినటువంటి కార్మికులు జీతాలు అందక నానా ఇబ్బందులను పడుతున్న జనవరి 27న ఆందోళనకై టీవీవిపి కమిషనర్ కు నోటీసు ఇచ్చి ఆందోళనలు నిర్వహిస్తున్న ప్రభుత్వం, అధికారులు చలించటం లేదని ఇలాగే నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రాబోవు రోజుల్లో పనులను పూర్తిగా నిలిపివేసి నిరవధిక సమ్మెకు సైతం వెలనున్నట్లు వారు హెచ్చరించారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం పిలిచిన టెండర్ లో వీరి జీతాలు 13600 రావలసి ఉండగా కేవలం 11000 మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని, పిఎఫ్ డబ్బులను కూడా తక్కువగా చెల్లిస్తున్నారని ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ప్రస్తుతం 19 జీతం రావాల్సి ఉన్నదని ప్రభుత్వం వెంటనే వీటి పైన స్పందించి కనీస వేతనాలు ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేయుచున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రతినెల 7వ తేదీ లోపు సక్రమంగా జీతాలు అందే విధంగా చూడాల్సినటువంటి ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని వారు తెలియజేశారు. టీవీ విపి కార్మికులకు కూడా రాష్ట్ర ప్రభుత్వము నుండి జీతాలు అందే విధంగా కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం దానిపై ముందడుగు వేయకుండా ఉందని వెంటనే వీరి సమస్యలపై స్పందించి రాష్ట్ర ప్రభుత్వం జీతాలను విడుదల చేయాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో నిరవధిక సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయాలని కనీస వేతనాల జీవోలను కార్మికులకు అమలు చేయాలని పెద్దపెట్టున్న నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సంతోష, ఎన్ లక్ష్మీ, కౌసల్యమ్మ, అంజమ్మ, ప్రకాష్, గణేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న ప్రజా బడ్జెట్

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు -రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వికసిత భారత్ లక్ష్యంగా 50 లక్షల కోట్ల బడ్జెట్ దాటి 60 ఏళ్లు దాటిన వృద్ధులకు బ్యాంకులో వడ్డీలో పన్ను మినహాయింపు మరియు 12 లక్షల వరకు ఆదాయపు పన్ను లేకపోవడం వ్యాపారులకు ఉపాధి కల్పించే ఎంఎస్ఎంఈ రంగానికి లక్షన్నర కోట్లతో యువతకు ఉపాధి చేయూత అందించిన ఘనత మన ప్రధాని మోడీదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ వారాసిగూడా చౌరస్తాలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతి సత్యనారాయణ, దత్తు, చైతన్య, సంపత్, సుబ్బారావు, ఓములు, నర్సింగ్ రావు, అగుల్ల శ్రీను, సురేష్, బాలయ్య, హాజీ, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### బ్యాండు మేళాలు, టపాసుల మోతలతో దద్దరిల్లిన బిఎన్‌రెడ్డినగర్





గజమాలలు, పుష్పాభిషేకాలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీల వాసులు
వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని అభిమానులు, కాలనీల వాసులతో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని కాలనీలు బ్యాండు మోతలు, టపాసుల మోతలతో మారుమ్రోగాయి. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల నుంచి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, కాలనీల వాసులు బ్యాండు వాయిద్యాలతో, టపాసులు పేల్చుకుంటు పెద్ద ఎత్తున గజమాలలతో బిఎన్‌రెడ్డినగర్‌లోని కార్పోరేటర్ నివాసానికి చేరుకొని పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు, కాలనీల వాసులు హాజరై లచ్చిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న అభిమాన నాయకుడు, నిజమైన ప్రజా సేవకుడు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అని అలాంటి నాయకుడు నిరంతరం ప్రజా సేవలో ఉండాలని, ఆ దిశగా భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందజేయాలని ఈ సందర్భంగా అభిమానులు, కాలనీల వాసులు కోరారు. ప్రజా సేవలో ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అభిమానులు ఆకాంక్షించారు. పుట్టిన రోజు వేడుకలను ప్రజల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందంటు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా 'అంజలి నాట్యాలయం'13 వ వార్షికోత్సవం!



ముషీరాబాద్, మేజర్ న్యూస్: అంజలి నాట్యాలయం13 వ వార్షికోత్సవం,హంసాంజలి ఛారిటబుల్ ట్రస్టు (రహ్మత్‌నగర్)2 వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెసె ట్డ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ముఖ్యఅతితిగా హాజరయ్యారు. హైదరాబాద్ సిటీ అడిషినల్ డీసీపీ ట్రాఫిక్ రామదాసు తేజావత్, మోడల్ స్కూల్స్ మాజీ జాయింట్ డైరెక్టర్ డా.పాలడుగు సరోజినీ దేవి, కవి సాహితీవిమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి అతిథులుగా పాల్గొన్నారు. నాట్యగురువు ,ఫౌండర్ ట్రస్టీ హంసవేణి శిష్యబృందం చేసిన సంప్రదాయ, జానపత నృత్యాలు విశేషంగా అలరించాయి. బాలలను ఆత్మీయంగా సత్కరించి మెమెంటోలను ప్రదానం చేసారు. కళాకారులకు, విద్యార్థులకు , నియోజకవర్గంలోని ప్రతిభావంతులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. బాలల నృత్యాలు సమ్మోహనంగా ఉన్నాయని పాలడుగు పేర్కొన్నారు. కవి రామకృష్ణ చంద్రమౌళి తన స్వీయ కవిత్వాన్ని చదివారు. బాలలకు మంచి బుద్దులను తె లుపుతూ సందేశమిచ్చారు. హంసవేణి మాట్లాడుతూ నాట్యాంజలిని ఆదరిస్తున్న పేరెంట్స్‌కు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అద్భుతంగా నాట్యం చేసిన బాలలను అభినందించారు.సినీ,టీవీ నటి ఖుషి పాల్గొని బాలలను ప్రశంసించారు వెంకటరెడ్డి,రేణు.లక్ష్మీ, రవి, గిరి, మధురవాణి పాల్గొన్నారు. ,

# విద్యతోనే విజ్ఞానం విజ్ఞానంతోనే సమాజ అభివృద్ధి

- పూర్వ విద్యార్థుల సమ్మేళనం అభినందనీయం
- పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలి
- విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎన్ పాపారావు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: విద్యతోనే విజ్ఞానం వికసిస్తుందని విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎన్ పాపారావు అన్నారు. వసంత పంచమి పురస్కరించుకొని జ్ఞాన సరస్వతి జయంతి వేడుకల సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం బాలానగర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ ఏకమై నిరుపేదల నివాసం ఉండే ప్రాంతాల్లో విజ్ఞాన భారతి స్వచ్ఛంద సేవా సంస్థ (విద్యారంగం) ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ బాలానగర్ లో 1983 న ప్రారంభమైంది. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం సహకార అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి హైమావతి, గిరిజాకుమారి, నాగమణి, సంధ్యారాణి, లక్ష్మీ, కోటేశ్వరి, విమల, నాగజ్యోతి అరుంధతి, రేఖ, అనిత, వివి రావు, (ఆదర్శ విద్యా నికేతన్) వెంకటేశ్వరరావు, లు ఈ కార్యక్రమానికి అండగా నిలిచారు. ప్రముఖ న్యాయవాది ఎల్ ఎస్ రావు సహకరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు డి రామస్వామి, ఉపాధ్యక్షులు ఎం. ప్రతాపరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం నరేంద్ర ప్రసాద్, అకాడమిక్ సెక్రటరీ డాక్టర్ పిసి శాస్త్రి, లీగల్ అడ్వైజర్ డి వి ఆర్ కె చార్యులు, ఆర్గనైజ్ సెక్రటరీ మురారి, స్పోర్ట్స్ గేమ్స్ సెక్రటరీ ఎన్ కృష్ణ, కల్చరల్ సెక్రటరీ ఏ రవీందర్, ఈసీ మెంబర్లు యుగంధర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



కురుమేడు గొల్లపల్లి గ్రామంలో దిండి యాదవ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి , చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , దిండి చంద్ర ప్రకాశ్ రెడ్డి ,దిండి శ్రీనాథ్ రెడ్డి , వెంకట్ చారి, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ గౌడ్ ,పల్లెలు నరసింహారెడ్డి, పల్లెల శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# బృందావన్ కాలనీలో తాగు నీటి సమస్య పరిష్కరించాలి

## ఏఇ ఉదయ్‌కు, కార్పొరేటర్, కాలనీవాసుల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని బృాఎందావన్ కాలనీలో నెలకున్న తాగు నీటి సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. మంగళవారం ఆమె, ఆ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నీటి సమస్యను ఆమె దృాఎష్టికి తీసుకుని వచ్చారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరే టర్, జలమండలి ఏఇ ఉదయ్ ను కాలనీకి రప్పించి, సమస్యను ఆయనకు వివరించా రు. అనంతరం ఆమె, కాలనీ వాసులతో కలిసి ఏఇ కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో ఎన్నో ఏళ్ల నుంచి తాగునీటి సౌకర్యం లేదని, దీంతో సుమారు 42 కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వీళ్ళకి మంచినీటి సరఫరా కోసం పైపులైను శాంక్షన్ ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. అసలే వచ్చేది ఎండాకాలం కాబట్టి,మంచినీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నేత గున్నాల చంద్ర శేఖర్ యాదవ్, కాలనీ వాసులు పోశెట్టి,శంకర్ రావు, ఝాన్సీ, శిరీష, వెంకటరమణ, రాధా బాయి, అరుణ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడిగా అంజన్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అవుల సురేష్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సమావేశం సూరారం పరిధిలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పి.వీరయ్య ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నుంచి నూతన నాయకత్వాన్ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షు డు సంబరవు నాగరాజు అధ్యక్షతన నిర్వహించా రు.ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడిగా అంజన్ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవుల సురేష్, ఉపాధ్యక్షులుగా ఓరుగంటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి మహేష్, ఉమ్మడి ప్రధాన కార్యదర్శిగా పి స్వామి ని ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు అంజన్ బాబు మాట్లాడుతూ,ల్యాబ్ టెక్నీషియన్స్ ఐక్యత, సంక్షేమం కొరకు నా వంతు కృాఎషి చేస్తానని,రాష్ట్ర నాయకత్వం నాకు ఇచ్చిన బాధ్యతను,నా కర్తవ్యం గా ,పారామెడికల్ అసోసియేషన్ కు నా వంతు సేవలందిస్తాను అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పి వీరయ్య మాట్లాడుతూ..ల్యాబ్ టెక్నీషియన్ లపై జరుగుతున్న వివక్షపై ప్రతి ఒక్కరు ఐక్యంగా కలిసి ఉండి పోరాడాలని,ల్యాబ్ మిత్రుల సంక్షేమం కోసం అందరూ కలసి కృాఎషి చేయాలని బలమైన నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని, జిల్లాలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను గుర్తించి



స్థానిక మెడికల్ ఆఫీసర్లకు కలెక్టర్లకు సమస్యల గురించి వినతి పత్రాలు అందజేయాలని సూచించారు. అలాగే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర రవీందర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దార్ల అజయ్,హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ తగరం సైదులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో అందరు కష్టపడి ఉన్నత స్థానాలకు ఎదగాలని కొనియాడారు.

# ప్రజారక్షణకు స్ట్రీట్ లైట్లు దోహదపడతాయి : కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపూర్ డివిజన్ లోని వివిధ కాలనీలో అవసరం ఉన్నచోట స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేస్తే ప్రజలకు రక్షణగా ఉపయోగపడుతుందని కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ తోపాటు వివిధ కాలనీలో విద్యుత్ లో లైట్లు బిగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి కాలనీలో అంధకారాన్ని తరిమేందుకు సుమారు 100 స్ట్రీట్ లైట్లను మంజూరు చేయించాను అన్నారు. డివిజన్ పరిధిలో స్ట్రీట్ లైట్ల అవసరం ఉంటే సమాచారం ఇస్తే వెంటనే అందించే ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైమాస్ట్ లైట్లు కూడా మంజూరు చేసే విధంగా కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృాఎష్ణారెడ్డి, కృాఎష్ణా గౌడ్ ,గంధం శ్రీను, మమత, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగుల గృహాల వద్దకు వెళ్లి చికిత్సలు అందించనున్న..

# అమోర్ ఆస్పత్రి, ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా నిర్ణయం

## అవగాహన నడకలో వెల్లడించిన డాక్టర్ కిశోర్ బి. రెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : క్యాన్సర్ రోగులు ఆస్పత్రికి రావాలన్నా కూడా కొన్నిసార్లు ఇబ్బంది పడతారని, అందుకని తాము నేరుగా వారి ఇంటికి వెళ్లి కొన్ని రకాల చికిత్సలు అందిస్తామని అమోరా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి తెలిపారు. లాస్ట్ మైల్ సర్వీస్ అనే ఈ సేవా కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని.. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా నిర్వహించిన నడక కార్యక్ర మంలో ఆయన ప్రకటించారు. తగిన అవగాహన, వీలైనంత త్వరగా గుర్తించడం ద్వారా క్యాన్సర్ను జయించగలమని..అలాగే మంచి ఆహారపు అలవాట్లు, చురుకైన జీవనశైలి ద్వారా క్యాన్సర్ రాకుండా కూడా నివారించగలమని, మహిళలు పరిశుభ్రత పాటించడం,ఎప్పటికప్పుడు రొమ్ము క్యాన్సర్ విషయంలో సొంత పరీక్షలు చేసుకోవడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్లు దరిచేర కుండా ఉంటాయని డాక్టర్ కిశోర్ బి. రెడ్డి ఈ సందర్భంగా వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ అనేది వైద్యపరంగా అతిపెద్ద సవాలు. కానీ, అవగాహన, త్వరగా గుర్తించడం, ముందస్తు నివారణ చర్యలతో చాలావరకు దాని ప్రభావాన్ని తగ్గించగలం. అమోర్ ఆస్పత్రిలో అన్నిరకాల క్యాన్సర్లకు చికిత్స లభిస్తుంది. ప్రజలకు దీని గురించిన వివరాలన్నీ తెలిపి,




ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకునేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. సమాజం మొత్తం సమగ్ర ఆరోగ్యంతో ఉండే దిశగా ఈ నడక అనేది ఒక మంచి ముందడుగు కావాలని ఆశిస్తున్నాం అని డాక్టర్ కిశోర్ బి. రెడ్డి చెప్పారు. అవగాహన నడక కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా పాల్గొన్నారు. వారిలో వైద్యులు, వైద్యవృాఎత్తిలోని ఇతర సిబ్బంది, రోగులు,చుట్టుపక్కల కాలనీల వాళ్లు ఉన్నారు.అమోర్ ఆస్పత్రి వద్ద ప్రారంభమైన ఈ మూడు కిలోమీటర్ల నడక.. చుట్టుపక్కల ప్రాంతాలన్నింటిలోనూ సాగింది. నడిచినవారంతా ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని క్యాన్సర్పై అవగాహన కల్పించారు. అలాగే పలు ప్రాంతాల్లో చర్చలు నిర్వహించారు. త్వరగా గుర్తించడం, సమయానికి చికిత్స చేయించుకోవడం,ఆరోగ్య కర మైన జీవనశైలితో క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని అందరికీ తెలిపారు.

# అభినందన



బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షులు గా ఎన్నికైన గుండగొని భారత్ గౌడ్ని చిక్కడపల్లి లోని వారి నివాసం వద్ద గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా ★సన్మానించారు .ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు , బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్.వినయ్ కుమార్ , సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, రాజు, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి, పాల శ్రీనివాస్, నర్సింహ,ఆనంద్ రావు, డి.కుమార్, జ్ఞానేశ్వర్ భారత్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## తెలంగాణ కులగణనపై టీజీవో రాష్ట్ర కార్యదర్శి హర్షం!





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి టీజీవో అసోసియేషన్ ధన్యావాదాలు తెలిపింది. బీసీల రిపోర్టు తయారు చేసి దాన్ని ప్రభుత్వానికి అందజేసిన బీసీ కమిషన్కు సైతం కృాఎతజ్ఞతలు చెప్పింది. కులగణన నిర్వహించడం మంచి నిర్ణయమని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎ. సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృాఎష్ణా యాదవ్, సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,చంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మిలను కలిసి కృాఎతజ్ఞతలు చెప్పారు.

# సినీ సంగీత విభావరి..




శివశక్తి ఆర్ట్ కల్చరల్ అసోసియేషన్ ; అరవింద్ ఆర్ట్స్ అసోసియేషన్; తెలంగాణ కల్చరల్ టూరిజం డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో సరిగమలు గలగలలు – శీర్షికన సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో మధురంగా సాగింది. శివశక్తి ఆర్ట్స్ శ్రీ క్రిష్ణ ;అరవింద్ ఆర్ట్స్ గాయకుడు రామకృష్ణ ;వీణ ; నూకల ప్రభాకర్తదితరులు పాటలను పాడారు.కట్టా రఘువీర్ గౌడ్ ఈ వేడుకను నిర్వహించారు.కట్టా రఘువీర్ గౌడ్ పలు నాటక పద్యాలను ఆలాపించారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# న్యూగో భారతదేశపు మొట్టమొదటి పూర్తి ఎలక్ట్రిక్ స్లీపర్ ఏసీ బస్సు

## • హైదరాబాద్‌రాజమండ్రి, విజయవాడ  విశాఖపట్నం మార్గాలలో ప్రారంభించింది

## • టికెట్ ధర రూ. 699/- మాత్రమే

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రీన్సెల్ మొబిలిటీకి చెందిన భారతదేశం లో అతిపెద్ద ఎలక్ట్రిక్ ఇంటర్సిటీ బస్సు సేవ అయిన న్యూగో, భారతదేశవు మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఏసీ స్లీపర్ బస్సు సేవను ప్రారంభించింది. ఈ వినూత్న ప్రయాణ సేవ సుస్థిరత, సౌకర్యాన్ని పెంపొందించడంలో కీలకమైన ముందడుగు. భారతదేశవ్యాప్తంగా ముఖ్యమైన మార్గాలలో విస్తరణ ద్వారా, న్యూగో స్లీపర్ బస్సు మార్కెట్లో ముఖ్యమైన వాటాను స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. న్యూగో ఎలక్ట్రిక్ స్లీపర్ బస్సులు ఢిల్లీఅమృతసర్, బెంగళూరుచెన్నై, హైదరాబాద్‌రాజమండ్రి, చెన్నైమధురై, విజయవాడ  విశాఖపట్నం, బెంగళూరు మధురై వంటి ప్రధాన మార్గాలలో నడుస్తాయి. సురక్షితమైన, సౌకర్యవంతమైన, మరియు సుస్థిరమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం న్యూగో యొక్క ప్రధాన లక్ష్యం. భారతదేశంలో 450 కే డబల్యు హెచ్ హెచ్ వి  బ్యాటరీతో హోమోలోగేట్ చేయబడిన మొట్టమొదటి స్లీపర్ బస్సులు ఇవే. గ్రీన్సెల్ మొబిలిటీ ఎండీ మరియు సీఈఓ దేవేంద్ర చావ్లా మాట్లాడుతూ, న్యూగో ఎలక్ట్రిక్ ఇంటర్సిటీ స్లీపర్ బస్సు సేవ ప్రారంభం భారతదేశంలో సుస్థిర రవాణా కోసం గట్టి అడుగు. గ్రీన్, శుభ్రమైన భవిష్యత్తు కోసం మా నిబద్ధతను ఈ బస్సులు ప్రతిబింబిస్తాయి. ప్రయాణికులకు అత్యు త్తమ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యం అందించడానికి, ఈ బస్సులు విస్తృతమైన బెర్తు, మెత్తటి టచ్ ఇంటీరియర్స్, యాంబియంట్ ఎల్ ఈ డి లైటింగ్, యూఎస్బీ ఛార్జింగ్ పోర్టు, నైట్ రీడింగ్ లైట్స్, బెర్త్ పాకెట్ మరియు ఆధునిక శానిటరీ సౌకర్యాలతో అమర్చబడి ఉన్నాయి. భద్రతను మెరుగుపరిచేందుకు, ఈ బస్సులు ఏబీఎస్ బ్రేకులు, ఏఎస్సీ , ఫుల్ ఎయిర్ సస్పెన్షన్ మరియు రోల్ ఓవర్–ఇంజనీరింగ్ ఫ్రేమ్ వంటి అత్యాధునిక భద్రతా లక్షణాలను కలిగి ఉన్నాయి. రెజెనరేటివ్ బ్రేకింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈ బస్సులు శబ్దం–రహితంగా, వైబ్రేషన్–రహితంగా మరియు పర్యావరణ అనుకూలంగా ఉంటాయి. ఒక ఛార్జ్‌తో 350 కిమీ ప్రయాణించగలిగే సామర్థ్యం, రోజుకు 600 కిమీ వరకు వేగంగా ఛార్జింగ్ ద్వారా విస్తరించబడే అవకాశం కలిగి ఉంది. మహిళల భద్రత న్యూగోకు అత్యంత ప్రాధాన్యత. ఇది 247 ప్రత్యేక మహిళా హెల్ప్లైన్, పింక్ సీట్ ఆప్షన్, పరిశుభ్రమైన మిడ్–పాయింట్లు, సీసీటీవీ సర్వైలెన్స్, లైవ్ ట్రాకింగ్, డ్రైవర్ బ్రీత్ ఎనలైజర్ టెస్టింగ్, మరియు 80 కి.మీ వేగ పరిమితి వంటి భద్రతా లక్షణాలతో ప్రయాణ సేవలను అందిస్తోంది.

## ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :  కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టలో మంగళవారం శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 54వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మధ్య స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయాకమిటీ సభ్యులు, భక్తులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్గా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి  కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తానని అన్నారు. అలాగే పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో ఎమ్ఎస్‌కే హెల్త్ టెక్నాలజీ సేవలు




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్: భారత్‌లో ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్‌కేర్‌లో విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ ఆధ్వర్యంలో డేటా–ఆధారిత మస్క్యులోస్కెలెటల్(ఎమ్ఎస్‌కే) హెల్త్ టెక్నాలజీని తమ సేవలతో అనుసంధానం చేయనున్నట్లు ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రయత్నంలో భాగంగా ప్రతిష్టాత్మక నార్డిక్ హెల్త్ ఫిన్‌లాండ్‌తో ప్రత్యేక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుని ఎమ్ఎస్‌కే హెల్త్ టెక్నాలజీ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెన్నెముక, భుజం, తుంటి, మోకాలి ఆరోగ్యం కోసం అత్యాధునిక బయోమెకానికల్ ఆప్టిమైజ్ వ్యాయామ చికిత్స పరికరాలు హైదరాబాద్‌లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీ.ఎస్.ఎస్.హెచ్)లో అందుబాటులో ఉంటాయన్నారు. ఇది సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాబోయే మొట్ట మొదటి స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అని తెలిపారు. అత్యాధునిక వెన్నెముక, క్రీడా ఆరోగ్య సంరక్షణకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత పెంచడానికి సిద్ధంగా ఉందన్నారు.

## బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా లంకాల దీపక్ రెడ్డి

### సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు జి.అనూహ్య రెడ్డి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యురాలు పి.అనూహ్య రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం ఆమె నివాసంలో పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో లంకాల దీపక్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను అదృష్టంగా భావించి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా దీపక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. అనూహ్య రెడ్డి మాట్లాడుతూ దీపక్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనుహ్య రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వరుణ్ నాయుడు పుట్టిన రోజు వేడుకలు

▶▶ సుధీర్ ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకుల పంపిణీ

▶▶ సామాజిక సేవతో మానసిక సంతృప్తి ఉంటుందన్న వరుణ్ డెవలపర్స్ రమేష్ నాయుడు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వరుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయకుడు కుమారుడు వరుణ్ నాయుడు పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వరుణ్  కుటుంబ సభ్యులు సుధీర్ ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అనాథలకు అన్నదానం చేశారు. వరుణ్ నాయకుడు తండ్రి వరుణ్ డెవలపర్స్ సి.ఎం.డి రమేష్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కుమారుడు వరుణ్  పుట్టిన రోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోకుండా తమ వంతుగా అనాథలు, పేదలకు సహాయ సహకారాలు అందించడంతో పాటు అనాథల మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోష దాయకంగా ఉంటుందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు పుట్టిన రోజుల సందర్భంగా హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా తమ వంతుగా పేదలు, అనాథలకు సహాయ సహకారాలు అందిం చాల్సిన అవసరం ఉందని రమేష్ నాయుడు ఆకాంక్షించారు. వేడుకల కార్య క్రమంలో వరుణ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ సుమలత, వరుణ్ నాయుడు తాత కోరే బాల వీరయ్య, నానమ్మ కోరె వెంకటలక్ష్మి, వరుణ్ డెవలపర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు రాజకీయ సమాధి కడతాం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ఆమోదం అసాధ్యమని తెలిసీ విభజించు పాలించు బ్రిటీష్ సంప్రదాయన్ని కాంగ్రెస్ తీసుకొస్తూ, దేశం లో ఏ రాష్టం సైతం వర్గీకరణ బిల్లు పై స్పందిచకుండా ఉంటే, రేవంత్ రెడ్డీకి దేనికోసం ఆతృత అని మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఎండ గట్టారు. తెలంగాణా లోకాంగ్రెస్ గెలుపుకోసం, అధికారం చేపట్టడానికి అహర్నిశలు శ్రమించిన మాల సామాజిక వర్గ, కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ, నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రాజకీయ సమాధి చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. మొత్తం రెడ్లు తెలంగాణ  రాష్ట్రాన్ని, తమ గుప్పిట్లో పెట్టుకొని రాజకీయ చైతన్యం కలిగిన మాలల జనాభా ను తక్కువగా  చూపించి వర్గీకరణ లో అత్యంత తక్కువ చేసి కేవలం 5శాతనికి పరిమితం చేస్తూ తెలంగాణా అసెంబ్లీ తీర్మానం చేయడం చాలా సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ లో ని మాల శాసనసభ్యులకు సిగ్గు, కులం పట్ల గౌరవం ఉంటే తమ పదవులకు రాజీనామా చేయాలని, సిగ్గులేని జన్మ లైతే పదవులను పట్టుకుని, రెడ్ల, మాదిగల కు ఊడిగం చేసుకోవాలని పబ్బతి చురకటించారు. మాల మంత్రులు, ఎమ్మెల్యే, ,మండలి సభ్యులు ఎలావర్గీకరణ తీర్మానం ఒప్పుకున్నారో  ఏ పదవుల కోసం జాతిని తాకట్టు పెట్టారో  తెలంగాణా మాల ప్రజలకు సమాధానం చెప్పాలని, లేదంటే రాబోవు ఎన్నికల్లో వాళ్ళ కు వ్యతిరేకంగా పనిచేయాలని మాల, ఉపకులాలకు  విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎన్ని డ్రామాలు చేసినా పార్లమెంట్ లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం అసాధ్యమని, 86మంది దళిత ఎంపిల్లో 79మంది చామార్ (మాదిగ) వర్గీకరనను వ్యతిరేకిస్తున్నారని పబ్బతి గుర్తు చేశారు.

## రాజ్యాంగాన్ని అమలు చేయకుండా స్వార్థ రాజకీయాలు నడుపుతున్న కాంగ్రెస్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : స్వార్థ రాజకీయాలు, నడుపుతున్న కాంగ్రెస్, బి. ఆర్.ఎస్  పార్టీలు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసు కుంటూ ప్రజల దృష్టి మళ్లీస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంతాను ఇచ్చిన ఏ హామీని నేటి వరకు నెరవేర్చ కుండా మీనమే షాలు లెక్కిస్తూ పబ్బం గడుపుతోందని, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు, మాతంగి హనుమయ్య ఎద్దేవా చేశారు. మంగళవారం నాంపల్లి లోని ఒక హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీ పై అగ్రహం తో,ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తే, ముఖ్యమంత్రి అదే ప్రజలను మోసం చేస్తూ, ముఖ్యమంత్రి ఇతర పార్టీలను లక్ష్యం చేసుకుని నిందిస్తూ ప్రజల దృష్టి ని మల్లిస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, తెలంగాణ లో మోస పూరిత మాటలతో పాలన కొనసాగుతోందని, మాతంగి. ధుయ్యబట్టారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో చేసిన జనాబా లెక్కలు, నేటికీ ప్రజలకు తెలియకుండా పోయాయని, రేవంత్ సర్కార్ చేసిన జనాబా సర్వే, జరిగిందో,లేదో ప్రజలకే తెలియకుండా పోయిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడు, జీవో ద్వారా ఎస్సి వర్గీకరణ అమలు జరిపితే, రాష్ట్ర పతి ఆమోదం పొందకుండా నాటి కేంద్ర కాంగ్రెస్ పెద్దలు అడ్డుకోవడం తెలిసిందేనని మాతంగి గుర్తు చేశారు. రైతు బంధు ఏమైందో రేవంత్ రెడ్డి కే తెలియాల న్నారు. అబద్దలతో పాలన ఎంతో కాలం కొనసాగలేదని అయన అన్నారు.

# ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

## ఈ బడ్జెట్ దేశ అభివృద్ధికి ఒక మైలురాయి : రవికుమార్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ,నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ లింగంపల్లి డివిజన్, మసీద్ బండ చౌరస్తాలో మోదీ చిత్ర పటానికి రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత 2025-2026 మోదీ ప్రభుత్వ 12వ పూర్తిస్థాయి బడ్జెట్ అని, 2014 నుంచి ఎన్నో సంస్కరణలు, ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని వాటి ఫలితాలు ఇవాళ స్పష్టంగా కనబడుతు న్నాయన్నారు. 70ఏళ్లు పైబడిన వారికి ఆర్థిక స్తోమత సంబంధం లేకుండా వైద్యం అందించడంలోనూ ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా మహిళా సాధికారతకు ప్రత్యేక నిధులు,రహదారులు ,రైల్వే మార్గాల కొరకు ప్రత్యేక నిధులు భద్రాచలం,మేడారం సమ్మక్క సారక్క ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు బోనాలు,బతుకమ్మ పండుగలకు,కేంద్ర ప్రభుత్వ నిధులు ఇలా మోదీ పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్, ఎల్లేష్, ఆంజనేయులు సాగర్, కిషోర్, ఆకుల లక్ష్మణ్ , మాణిక్ రావు ,రమణయ్య ,సత్యనారాయణ, శ్రీశైలం కురుమ ,వెంకటస్వామి రెడ్డి,రమేష్ ,శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్ ,రాజు ,గణేష్ ముదిరాజ్, శివారెడ్డి, బాబు ముదిరాజ్, ప్రేమ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, రాయల్, మొదలగు వారు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శిగా సామ మహేందర్‌రెడ్డికి

# నియామక పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి పి. సబితారెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహేశ్వరం నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ కార్యదర్శిగా సామ మహేందర్‌రెడ్డికి మంగళవారం శ్రీనగర్‌కాలనీలోని మాజీ మంత్రి పి. సబితారెడ్డి స్వగృహంలో ప్రత్యేకంగా సామ మహేందర్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం గుడిమల్కాపూర్ మార్కెట్ బాలాజీనగర్ కాలనీ అధ్యక్షులు ఆడ్కి మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి సామ సురేందర్‌రెడ్డి, వెంకట్‌రావు,శ్రీనివాస్‌రెడ్డి,బి.ఆర్.ఎస్. సీనియర్ నేత కె.శ్రీధర్ సాగర్,వెంకటరమణ,మహేష్,సామ నరేందర్‌రెడ్డి, కార్వాన్‌కు చెందిన సోషల్ వర్కర్ మహ్మద్ పాష తోపాటు బాలాజీనగర్‌కాలనీకిచెందిన పలువురు ప్రతినిధులందరు సామ మహేందర్‌రెడ్డిని ప్రత్యేకంగాకల్సి శాలువాకప్పి,పూల మాలవేసి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీనగర్ కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ సామ మహేందర్‌రెడ్డికి మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ నియామకం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు. తమ సహోదరుడికి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేకంగా మహేశ్వరం నియోజకవర్గం ఏమ్మెల్యే ,మాజీ మంత్రి పి. సబితారెడ్డికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. అనంతరం సామ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను రైతు కుటుంబానికి చెందిన వాడినని, మహేశ్వరం నియోజకవర్గంలో రైతులు ఏదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటంచేసి, రాష్ట్ర ప్రభుత్వంమీద తగిన వత్తిడి తీసుకువచ్చి, రైతులకు అండగా నిలుస్తానన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో స్థానిక ఏమ్మెల్యే పి. సబితారెడ్డిగారు చేస్తున్న అభివృద్ధిపనులన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేస్తానని,ఏమ్మెల్యే పి. సబితారెడ్డిగారు స్థానిక ప్రజల్లో తిరుగులేని గొప్ప నాయకురాలిగా ఏదిగిందని, ఆమె సహాకారంతో తాను నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్.పార్టీ బలోపేతానికి, బి.ఆర్.ఎస్. పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తానన్నారు. తనను నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ మంత్రి పి. సబితారెడ్డిగారికి,బి.ఆర్.ఎస్.పార్టీ అధినేత కె.సి.ఆర్.గారికి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సామ మహేందర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలను ఏప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, సమస్య పరిష్కారానికి పాటుపడతానన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బుద్ధి శ్రీనివాస్

దుండిగల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా (రూరల్) నూతన అధ్యక్షుడిగా బుద్ధి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం షామీర్పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా లోని పార్టీ కార్యాలయం వద్ద పలువురు కార్యకర్తలతో కలిసి బౌరంపేట మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ బుద్ధి శ్రీనివాసును అభినందించారు. సుదీర్ఘకాలంగా బుద్ధి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ పార్టీకి ఆయన చేసిన సేవలకు జిల్లా అధ్యక్ష పదవి దక్కడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ హర్షణీయం

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కూడా ఆమోదించాలి

### లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ, ప్రెసిడెంట్ శ్రీనివాసచారి



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : హైదరాబాదులో అత్యున్నత న్యాయస్థానం , సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ , సిటీ సివిల్ కోర్టు బారసోసియేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస చారి తో కలిసి లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ లాయర్స్ ఫోరం సోషల్ జస్టిస్ క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆల్ బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల సమాచారాన్ని సేకరించి న్యాయవాదులకు సంబంధించిన క్యాలెండర్ ని రూపొందించి ప్రాక్టీస్ చేస్తూనే సామాజిక చైతన్యం కోసం పోరాడుతున్న న్యాయవాది నర్రి స్వామి అభినందనీయులు అన్నారు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ మరణించడం హర్షణీయం అదేవిధంగా న్యాయవాద ప్రొటెక్షన్ కూడా ఈ క్యాబినెట్ లోనే ఆమోదం తెలపాలి అని ప్రభుత్వాన్ని కోరుచున్నాము , బీసీ ప్రభుత్వ లేని అడ్వకేట్ గా ఎన్నికై పని చేసిన సిటీ సివిల్ కోర్టులో న్యాయవాదుల క్యాలండర్ నీ ఆవిష్కరించడం చాలా సంతోషకరం, రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థలో జడ్జిల నియమాకాలో, బార్ కౌన్సిల్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించాలని మా లాయర్స్ ఫోరం కోరుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ బార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై శ్రీనివాసులు చారి , ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, జాయింట్ సెక్రెటరీ రమేష్ కుమార్ కార్యవర్గ సభ్యులు వి మధుసూదన్, సరిత మిశ్రా , అశోక్ సీనియర్ న్యాయవాదులు నాగభూషణం , హనుమంత్ పటేల్, పరశురాం జూనియర్ న్యాయవాదులు సుమన్ బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు

## కార్మిక ప్రజా వ్యతిరేక బిజెపిపై పోరాటాన్ని కొనసాగిద్దాం



కొంపల్లి మేజర్ న్యూస్ : కార్మిక ప్రజా వ్యతిరేక బిజెపిపై పోరాటాన్ని కొనసాగిద్దాం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను, ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. మంగళవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోనీ ఐ ఎన్ టి యు సి కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను, ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్లో గాడిద గుడ్డు ప్రతిపాదించిందని దీనికి నిరసనగా జరగబోయే జాతీయ వామపక్ష లౌకిక కార్మిక సంఘాల నిరస నేడు ఉదయం 9 గంటల కురైతు బజార్ నుండి ఉషోదయ టవర్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు ఉండి, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి బడ్జెట్ను కేటాయించడంలో విఫలమయ్యారని ఇందుకు కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు చట్టాలను రద్దుచేసి కార్మికులపై పని భారాన్ని మోపుతున్న కేంద్రానికి బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మికులందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి హనుమంత రెడ్డి, ఐ ఎన్ టి యు సి కార్మికులు వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొంటారని, కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కృష్ణ గౌడ్, జాతీయ ఆర్గనైజర్ నడిమింటి నాగరాజు, భాస్కర్, ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం జ్యోతి, బి లలిత, పరివిన సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 కేంద్ర బడ్జెట్ పై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతపట్ల ప్రశాంత్ విశ్లేషణ

## మౌలిక సదుపాయాల పెరుగుదల, పన్ను ఉపశమనం లకు పరిమిత మద్దతు



సోమాజిగూడ న్యూస్: కేంద్ర బడ్జెట్ 2025 భారత ఆర్థిక వ్యవస్థను దీర్ఘకాలిక వృాఎద్ధి దిశగా తీసుకెళ్లే వ్యూహాత్మక మార్పులను సూచిస్తోంది. హైదరాబాద్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతపట్ల ప్రశాంత్ బడ్జెట్పై తన విశ్లేషణను అందించారు. మౌలిక సదుపాయాలకు భారీ కేటాయింపుకేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృాఎద్ధికి పెద్దపీట వేసింది. ఛ10.18 లక్షల కోట్లు కేటాయించడంతో, ఇది ్రాలో 3.1% కవర్ చేస్తుంది. 2024 బడ్జెట్లో ఈ ఖర్చు ఛ9.87 లక్షల కోట్లుగా ఉండగా, తాజా బడ్జెట్లో గణనీయమైన పెరుగుదల కనబడింది. ఈ పెట్టుబడులు రోడ్లు, రైళ్లు, విమానాశ్రయాలు, పట్టణాభివృాఎద్ధి వంటి రంగాలను ప్రోత్సహించి మౌలిక నిర్మాణాన్ని వేగవంతం చేయనున్నాయి. ఆర్థిక లోటు తగ్గింపు స్థిరమైన దృాఎష్టి2024లో 4.8%, 2023లో 5% గా ఉన్న ఆర్థిక లోటు లక్ష్యం ఇప్పుడు ★★4.4%★★కి తగ్గించబడింది. ఇది ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పన్ను సంస్కరణలు మధ్యతరగతికి ఉపశమనం పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చే విధంగా జీరో-టాక్స్ బ్రాకెట్ను ఛ12.75 లక్షలకు పెంచారు. దీని వల్ల ఛ40,000 - ఛ1.2 లక్షల మధ్య అదనపు ఆదాయం పన్ను చెల్లింపుదారుల చేతిలో మిగిలే అవకాశముంది. ఇది మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించనుంది. విదేశీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ 2024లో 81.72 బిలియన్ విదేశీ పెట్టుబడులు ప్రవేశించిన నేపథ్యంలో, ★★బీమా రంగంలో ్రా పరిమితి 100%★★కు పెంచడం బడ్జెట్లో మరో ముఖ్యమైన నిర్ణయం. దీని ద్వారా 5-10% ్రా ప్రవాహం పెరగొచ్చని అంచనా వేయబడింది. లకు పరిమిత ప్రోత్సాహం లు మరియు స్టార్టప్లకు తగినంత ప్రోత్సాహం లభించలేదని నిపుణులు అంటున్నారు. 2023 బడ్జెట్లో రంగంపై మరింత దృా ఎష్టి పెట్టగా, తాజా బడ్జెట్లో ఆ స్థాయిలో మద్దతు లభించలేదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ రంగాలకు వైశాల్యంగా విధానపరమైన ప్రోత్సాహం అవసరమని డాక్టర్ ప్రశాంత్ సూచించారు.

## మల్కాజిగిరిలో..ఫుడ్ ఇన్స్పెక్షన్, శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి: కార్పోరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బుధవారం నుండి మల్కాజిగిరి డివిజన్ లో ఒక వారం రోజులు పాటు ఫుడ్ ఇన్స్పెక్షన్, శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్ ఏఎంఓ హెచ్ మంజుల, ఫుడ్ ఇన్స్పెక్టర్ జంగారెడ్డి లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మల్కాజిగిరి డివిజన్ లోని పలు కాలనీలలో శానిటేషన్ సమస్యలు ఉన్నాయని తెలిపారు. అదే విధంగా పలు హోటల్స్, రెస్టారెంట్లు అపరిశుభ్రంగా ఉంటు న్నాయని, ఫుడ్ క్వాలిటీ పాటించడటం లేదని, నాసిరకం ఆహారపదార్థాలు తినడం వల్ల తాము అనారోగ్యాల బారిన పడుతున్నామని డివిజన్ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల నుంచి తనకు అనేక ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు ఈ సందర్భంగా చేపట్టాల్సిన స్పెషల్ డ్రైవ్ ప్రణాళిక పైన కార్పొరేటర్, మున్సిపల్ అధికారులతో చర్చించారు.



### టి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్-కార్యదర్శి కె.శ్రీనివాస్‌లకు ఘన సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులు విక్రమ్‌కుమార్,జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లు నూతనంగా ఏన్నికైనందున కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి. యూనిట్ అధ్యక్షులు తూముకుంట రాజు, సభ్యులు స్రవంతి,నిహారిక తదితరులు ప్రత్యేకంగా నూతన జిల్లా అధ్యక్షులు, జిల్లా క్యాదర్శిలను ఘనంగా సత్కరించి, పూలమాలవేసి,పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

# పేరుకుపోయిన చెత్తను కాల్చిన ఓ ప్రబుద్ధుడు

**- కాస్త పెద్ద మంటగా మారి తగలబడిన ప్రాంతం - అప్రమత్తమై డయల్ 100కు సమాచారం అందించిన స్థానికులు**





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): ఖాళీ ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తను ఓ ప్రబుద్ధుడు తగలబెట్టాడు. అది కాస్త మంటగా మారి ఆ ప్రాంతమంతా తగలబడిపోయింది. దీంతో స్థానికులు అప్రమత్తమై డయల్ 100 వారు వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారం అందించడంతో, నార్సిందది పోలీసులు లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీ, కేకే నగర్ ఫేస్ 1, సాయి బాలాజీ నగర్, మధ్యలో సర్వే నెంబర్ 51 తొమ్మిది ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలం అంతా ఖాళీ ప్రదేశం కావడంతో ఇందులో చెత్త చెదారాలతో పాటు పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో నివసించే గుర్తు తెలియని వ్యక్తి ఈ ఖాళీ ప్రదేశంలో చెత్త పేరుకుపోయిందని మంగళవారం ఉదయం చెత్తను తగలబెట్టాడు. ఈ ప్రదేశంలో పిచ్చిమొక్కలు ఎండిపోయి ఉండటం కారణంగా ఈ చెత్త తగలబడే క్రమంలో పిచ్చి మొక్కలకు మంటలు తగలడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. ఏం జరుగుతుందని స్థానికులు తెలుసుకునేలోపే ఆ ప్రాంతమంతా మంటలు వ్యాపించడంతో కేకే నగర్ ఫేస్ 1 అధ్యక్షుడు రాధాకృష్ణ వెంటనే డయల్ 100 కు సమాచారం అందించారు. పోలీసులు సకాలంలో స్పందించి సంఘటన స్థలానికి అగ్నిమాపక వాహనంతో రావడంతో మంటలను ఆర్పివేశారు. ఏ మాత్రం ఆలస్యమైన చుట్టూ ఉండే ఇళ్లల్లోకి మంటలు వ్యాప్తి చెంది తగలబడి పోయేవని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకే నగర్ ఫేస్ 1 అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశాలలో చెత్త ఉంటే ఆ చెత్తను తొలగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో చెత్తను తగలబెట్ట వద్దని, దాని కారణంగా వాయు కాలుష్యంతో పాటు వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పక్కా గృహాలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4)ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆమనగల్ మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని చంద్రాయన పల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన బాలకోటి, గోపి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి తదితర పథకాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మానయ్య, రాగ్య నాయక్, కృష్ణా నాయక్, శ్రీను నాయక్, మల్లేష్, హరియా, రవి, గోపాల్, రమేష్, లక్ష్మణ్, శంకర్, బద్రు, గోపి తదితరుల పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు

ఆమనగల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) ఆమనగల్లు పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకల సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలే మల్లయ్య, గోరటి నర్సింహా, లండం చంద్రయ్య, లండం కృష్ణయ్య, గోరటి దేవేందర్, గుండమల్ల జగన్, ఎనమళ్ళ రమేష్, కోరే రవి, ఎనమళ్ళ పర్వతాలు, లండం మొగులయ్య, లండం సాలయ్య, లండం నర్సింహా, వడ్డెమోని రవి, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మేయర్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 04): నాయి బ్రాహ్మణ సంఘం అసోసియేషన్ క్యాలెండర్ ను బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ బుడగ జంగం కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మీర్పేట్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్ ఆవిష్కరణ మరియు నూతన కమిటీకి సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న టిపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కామోజీ తిరుపతయ్య, కె రవీందర్, నాయకులు జెల్ల రమేశ్ గౌడ్, గిరి ముదిరాజ్, మహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం షాపుల సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం టెండర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం షాపుల సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం వేలం పాటను ఈ నెల 12 న నిర్వహించనున్నట్లు సముదాయం సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. బైరాగిగూడలోని ప్రభుత్వ డ బుల్ బెడ్ రూం సముదాయంలో దుకాణ సముదాయం అద్దె కోసం ఈ టెండర్ ఉండనుందని తెలిపారు. వేలంపాట అధికారుల సమక్షంలో జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సొసైటీ సభ్యులను ముందస్తుగా సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్‌నెంబర్ 9030237803 లలో సంప్రదించాలన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధి లోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.